నుదుటొప్ప మణిపీఠిఁ గూర్చుండఁ జేసి, సుదతియొక్కతె నీకు సురటి వీచెడిని
కప్పురంపువిడె మొక్కకాంతాలలామ, నృపతికందిచ్చెఁ జూచినవేడ్క నప్పుడు.
అంత నా సర్వాంగసౌభాగ్యనాయకుఁడు, సంతసంబునఁ బొంగి సయ్యాటలాడ
ససమించు బంగారుపావలు వొడిచి, ముసలిక చిత్రాంగి మణిసౌధమునకు
నరుదెంచెఁ జెలియున్న యరుదెంచినరుగ, దరియంగఁ జని కన్నుదోయి యందుఁ గేలఁ
గనుఁగొని యిదియేమొకో కల్కి నేఁడు, గనుఁగొన నొకతీరుగా నున్నదనుచు
మెల్లనె యొద్దకన్నెలఁ గూరుచుండి, యుల్లంబుపలుకఁ బయ్యెదచెలి నెనసు
నెంతలో తలగొన్నిష్ఠ నిక్కనకేమి, పలికికి కొఱగాని పలుకులు నాకుఁ
దెలుపుమా పట్టికోపించి నీయొమ్మటుఁ, జలమారి దండించి చాల నెంచెదవు
నీమాటఁ జెప్పిన నీయాజ్ఞ వినిన, భామరో పాపముపాపమైన నిలుచు
దొరలుఁ గింకరులు మంత్రులు పురోహితులుఁ, గరయాన నీయానఁ గడవకయుండిరి
తలఁపున మెలఁగుచు దవిలి యేఁ బరుగ, సలుగఁ గారణమేమి యలివేణి నీవు
తగు హంసతూలికాతల్పముల్ విడిచి, పొగలుచు నేలపైఁ బొరలాడ నేల
చీనిచీనాంబరశ్రేణు లుండఁగను, చానరో మలినవస్త్రముఁ గట్టనేల
తొడవులు సడలించి తోరంపు మేను, బడల పెన్గొదవకుఁ బాల్పడ నేల
చిలుకబోదలను మచ్చికఁ జేసి ముద్దు, చిలుకపంజరంబులఁ జెప్ప వేమిటికి
నెమ్మికూటువల నెన్నికె గూడపెట్టి, నెమ్మితో నాటలు నేర్ప వేమిటికి
బట్టిగాదుల కేలఁ బట్టి యింపార, గట్టిగా మాటలు గరప వేమిటికి
తెలిసిట్టగమిఁ జేరఁబిసి వేల్బుద్ధి, దెలిపి మెల్లనె నడల్ దిద్ద వేమిటికి
యొలనాగ సోయగం బెలయఁ జెలంగి, యొలమితోఁ మాఁగుటుయ్యెల లూఁగ నేల
పెంపార పలిజెలిబిలిపాట వాడి, యింపుగా వీణె వాయింప వేమిటికి
తళుకుకొన్నిమ్మచ్చట్టదగుఁ జూచి నోసల, నలతిఁ గస్తూరినామ మలరింపవేమి
గమగమవలచు చిక్కనిమంచిగంధ, మమరఁ జన్నుబ్బుల నలఁద వేమిటికి
జిగిమించు క్రొత్తగొజ్జఁగపూసరములు, సొగసుగాఁ గ్రొమ్ముడిఁ జుట్ట వేమిటికి
కలికిరో చొక్కపుఁ గప్పురంబుగూర్చి, చెలువార దములంబు సేయ వేమిటికి
యిన్నాళ్లవలె నాకు నెదురుగా వచ్చి, చిన్నారినగవులు చెంగలింపంగ
కులుకుచు తళుకువాల్ కొనజూపు లెలయఁ, బలుమరు పలపోఁ బలుక వేమిటికి
చెల్లంబో నీవరజేసి యిట్లున్న, తల్లడంబైన నెట్లు దాళుదునింక
కలనైన నే నిమ్ముగాదని మరుని, కలన నొండొకయింతిఁ గలపొంటి కలదె
చిలుకలకొల్కి నీచిత్తంబె యెఱుంగు, తలిరుబిల్తుండె సాక్షి తామరసాక్షి.

సింగారములకుప్ప చెలియ నీకోడలు, [illegible] నవ్వులజాణ
కన్నిమ మెప్ప నారల నేరము లెంచుగాని. [illegible]
ననుపమగుణశాలి నసుకోనుగాని. [illegible]
జగదుండగీడనజాలు తనూజు. [illegible]
పాలంతిరో తమచెల్ల పులిచెల్లయనుచుం, [illegible]
పాపనిదునుమటి పాపమంచనెదు, కోపున [illegible]
కొడుకు నేరము లెన్నుకొనక నిపహహ. [illegible]
హాహామ్మ కొఱగానిపోకలు మాని, [illegible]
ననియదల్చుచు తూలనాడిన మిగుల, [illegible]
దరికొని రగల తత్తరుపాటుసంగ, [illegible]
పడ నావదాగిన పసరంబుమాడ్కి, [illegible]
మీఁదఁబడ్డటుల నేమి యుఁబోఁచ కపటం, [illegible]
పరిచారికలు వెంట బలసి యేతేర, [illegible]
చిగురుటాకులఁబోలు చేయినిమఱల, [illegible]
ముంగురుల్ చెదరి నెమ్మొగమెల్లఁ గప్ప, [illegible]
గనుఁగవబాష్పముల్ కాల్వలై పారలఁ, [illegible]
కోరియామనిగండుగోయిలగొల్చు, తీరున నెలుఁగెత్తి తెగియేడ్వఁదొడఁగె
హా కుమార జగన్నుతామలాకార, శ్రీకరగుణసార సింధుగంభీర
నలినబాంధవతేజ నవ్యమనోజ, చలితశతృసమాజ [illegible]
జలరుహదళనేత్ర జనమతిపాత్ర, విలసితచారిత్ర [illegible]
భూరిబలోద్దామ భూపలలామ, సారయశస్తోమ జగదభిరామ
లోకసంస్తుత్యశీలుఁడ। వనఁదగిన, నీకిట్టి పెనువంత నేఁడు వాటిలెనె
మునుకొని పెక్కునోములు నోమి నోమి, పానుపార నెల్లవేల్పులఁ గొల్చికొల్చి
నెలలు తొమ్మిదియును నిండార మోచి, కులదీపకుఁడవని కోరికన్నట్టి
పుత్రరత్నమ పెనుభూతమైనట్టి, చితాగ్నికిప్పు డెఱఁజేసితి నిన్ను
నాముద్దుకుఱ్ఱఁడ నను గన్నతండ్రి, నీమోముఁ గనలేక నే నెటులోర్తు
కడలేని పుత్రశోకపయోధి నెట్లు, గడతు నెవ్వారు [illegible] నాకు
తండ్రి యియ్యార్తిఁ గుందఁగ ముందదేమొ, చంద్రనిష్ఠుల [illegible]
దైవంబు నిన్నింత తప్పనీక్షించి, నీవంటికొమరుని నేఁడు [illegible]
తలఁచిన నారయొద్దనె యుండుననుచుఁ, [illegible]

